
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 24-6-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




9లో

## చెన్నూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- కోటపల్లి మండలంలో విస్తృత పర్యటన.. పలు పనులకు భూమిపూజ

**రామకృష్ణపూర్ జూన్ 23(క్రైమ్ మిర్రర్):** చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంగళవారం కోటపల్లి మండలంలోని లింగన్నపేట,ఏదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి,ఆల్గాం, వెంచపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కుమాం

5లో

## అమీన్‌పూర్ అతలాకుతలం

భారీ వర్షానికి అమీన్‌పూర్ ప్రాంతం అతలాకుతలం అయ్యింది. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్ల పరిధిలోని పలు రహదారులు జలమయమయ్యాయి. వీధుల్లో నడుములోతు వరదనీరు చేరడంతో పాటు సెల్లార్లలోకి వరద చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాహనాలు నీట మునిగాయి. బల్దియా సిబ్బంది అతికష్టం మీద సెల్లార్‌లలోని నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపారు. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



## అంతర్రాష్ట్ర కార్ల దొంగను పట్టుకున్న వనస్థలిపురం పోలీసులు

### మూడు కార్లు, ఒక బైక్ స్వాదినం, నిందితుడిని రిమాండ్ కు తరలింపు



**ఎల్బీనగర్ జూన్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి**

అంతర్రాష్ట్ర వాహనాలు దొంగతనం చేసే ఒక ఘరానా నిందితుడిని వనస్థలిపురం పోలీసులు మరియు ఎల్బీనగర్ సిసిఎస్ పోలీసులు ఇల్లా వెంకటరమణ(37) అనే నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఎల్బీనగర్ డిసిపి అనురాధ ఐపీఎస్ తెలిపిన వివరాల ప్రకారం మల్కాజ్గిరి కమిషనరేట్, వనస్థలిపురంలోని సుష్మా థియేటర్ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్ పై వెళ్తుండగా పోలీసులు అతనిని అడ్డుకున్నారు ఆ వాహనదారుడు భయాందోళనకు గురై పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అతన్ని చాకచక్యంగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారూ, అతని వద్ద ఉన్న ఒక బ్యాగ్ ని తనిఖీ చేయగా అందులో వాహనాల గ్లాసులను పగలగొట్టే పరికరాలు లభ్యమయ్యాయి అని, అతనిని వెంటనే అదుపులోకి తీసుకొని విచారించగా తను గతంలో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నాడు అని, కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించాము అని డిసిపి అనురాధ తెలిపారు.

**నేరస్తుడి వివరాలలోకి వెళితే**

ఇల్లా వెంకటరమణ, రాజమహేంద్రవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామానికి

2లో

# చెన్నూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

దీపక్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించామని, ప్రతి గ్రామానికి రూ. 10 లక్షల చొప్పున పనులు చేపడుతున్నట్లు తెలిపారు. లింగన్నపేట గ్రామంలో గతంలో రూ.20 లక్షల ఈజీఎస్,ఎస్.డి.ఎఫ్. నిధులతో 14 విద్యుత్ స్తంభాలు,4 బోరుబావుల పనులు పూర్తి కాగా, తాజాగా మరో రూ. 10 లక్షలు కేటాయించామన్నారు. ఏదుల బంధంలో రూ. 15 లక్షల ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి.నిధులతో, అలాగే ఆల్గాం,వెంచపల్లి, జనగాం గ్రామాల్లో రూ. 10 లక్షల చొప్పున కేటాయించి పనులు ప్రారంభించామని వివరించారు.



**సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష..**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను పక్కాగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూరు నియోజకవర్గంలో 2 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అమృత్ 2.0 పథకం ద్వారా రూ. 100 కోట్లతో తాగునీటి ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటు పనులు సాగుతున్నాయన్నారు. చెన్నూరులో నీటి వనరుల కోసం రూ. 40 కోట్లతో ప్రత్యామ్నాయ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

**విదేశాల్లోనూ ఉద్యోగ అవకాశాలు..**

యువతకు అండగా నిలిచేందుకు రూ. 46 కోట్ల వ్యయంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వృత్తి విద్యా కోర్సులు అందించి స్థానికంగానే కాకుండా విదేశాలలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ.. చెన్నూరులో 23 మంది వైద్యుల నియామకంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మందమర్రి ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి పునఃప్రారంభానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సమర్థవంతమైన విధానాల వల్ల సింగరేణి సంస్థ రూ. 11 వేల కోట్ల లాభాన్ని సాధించిందన్నారు.

**ఇసుక మాఫియాపై ఉక్కుపాదం..**

నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు సి.సి. కెమెరాలు, వే బ్రిడ్జిల ద్వారా నిరంతర నిఘా ఉంచుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. ఆల్గాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి.. అక్కడ విద్యుత్, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..**

పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సే నో టు డ్రగ్స్" కార్యక్రమంపై మంత్రి మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయాలపై పోలీసులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాఘవేంద్ర, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ కమాన్ వద్ద సమస్యపై హైడ్రా నజర్

**కమిషనర్‌కు కాలనీ ప్రతినిధుల వినతి**



**నిజాంపేట్, జూన్ 23 (క్రైమ్ మిర్రర్):** మియాపూర్ - గండిమైసమ్మను కలుపుతూ నిర్మిస్తున్న 6 లైన్ల రహదారి ప్రధాన వరద కాలువలను ప్రగతినగర్ కమాన్ వద్ద చిన్న పైపులకు అనుసంధానం చేయడంపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'హైడ్రా' కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్ తదితరులు హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను స్వయంగా కలిసి ఈ విషయమై ఒక వినతిపత్రం సమర్పించారు. ?రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న 1200 ఎంఎం చొప్పున మొత్తం 2400 ఎంఎం సామర్థ్యం గల భారీ వరద కాలువలను, ప్రగతినగర్‌లోని కేవలం 200 ఎంఎం చిన్న పైపులకు అనుసంధానం చేయడం వల్ల భవిష్యత్తులో కాలనీలకు తీవ్ర వరద ముప్పు సంభవిస్తుందని కమిషనర్ రంగనాథ్‌కు వారు క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించారు. ఈ వరద నీరంతా నివాస ప్రాంతాల్లోకి రాకుండా నేరుగా చెరువుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, లోపభూయిష్టంగా ఉన్న ఇంజనీరింగ్ పనులను సరిదిద్ది సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్, ఈ సమస్యను తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కాలనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.



# పిడుగుపాటుకు గుర్రై గొర్రెల కాపరి మృతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నిన్న అనగా 22-06-2026 తేదీన మధ్యాహ్నం 03:40 గంటల సమయంలో, నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సంక బుద్ది నాగరాజు (32), తండ్రి బిక్షమయ్య, కులం యాదవ్, వృత్తి గొర్రెల కాపరి, వట్టిమర్తి గ్రామానికి చెందిన దాడి శ్రీనివాస్ యొక్క వ్యవసాయ భూమిలో గొర్రెలు కాస్తుండగా అకస్మాత్తుగా పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మృతుడి భార్య సంక బుద్ది మాధురి, భర్త నాగరాజు, వయస్సు 28 సంవత్సరాలు, కులం యాదవ్, వృత్తి వ్యవసాయ కూలీ, నివాసం వట్టిమర్తి గ్రామం, చిట్యాల మండలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రవి కుమార్ తెలిపారు

# ఏటీఎం నగదుతో డ్రైవర్ పరార్

సైదాబాద్, జూన్ 23 : ఏటీఎంలకు నగదు సరఫరా చేసే క్యాష్ వాహన డ్రైవర్ రూ.17 లక్షల నగదుతో పరారైన సంఘటన మంగళవారం ఐఎస్ సదన్ పీఎస్ పరిధిలో కలకలం రేపింది. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సాయిప్రకాశ్‌గౌడ్ కథనం ప్రకారం.. ఎస్బీఐ బ్యాంక్ క్యాష్‌ను ఏటీఎంలలో డిపాజిట్ చేసే టీమ్ పోస్ ఏజెన్సీలో కరీంనగర్ జిల్లా జగిత్యాలకు చెందిన శ్రీనివాస్ 4 నెలల క్రితం డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరి ప్రస్తుతం బాలానగర్‌లో నివాసముంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో సంతోష్‌నగర్-రెయిన్ బజార్ ప్రధాన రహదారిపై ఉన్నఎస్బీఐ ఏటీఎంలో నగదు డిపాజిట్ చేయడానికి వచ్చారు. ఎస్బీఐ బ్యాంక్ ఏటీఎంలో నగదు డిపాజిట్ చేయ దానికి వెళ్తున్న సమయంలో ముందుగా వేసుకున్న ప్రథకం ప్రకారం వాహన డ్రైవర్ శ్రీనివాస్ అక్కడికి ముందుగానే పిలిపించుకున్నబైక్‌పై అదను చూసి రూ.17లక్షలు ఉన్న బ్యాగ్‌ను తస్కరించి పరారయ్యాడు. వెంటనే టీమ్ పోస్ ఏజెన్సీ సంస్థ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు ఐఎస్ సదన్ పీఎస్ ఎస్ఐ సాయి ప్రకాశ్‌గౌడ్ స్పాట్‌కు చేరుకొని సీసీ ఫుటేజ్, వివరాలను సేకరించారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాల ఫుటేజీలను ఆధారంగా పరారైన డ్రైవర్ శ్రీనివాస్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సాయి ప్రకాశ్ గౌడ్ తెలిపారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి డిమాండ్



**మోత్కూరు జూన్ 23 క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లోని పాటిమట్ల నుండి అడ్డగూడూరు వరకు బృందావనం కాలువ పనుల కొరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కోటి రూపాయల నిధులను విడుదల చేసినప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుంది అని, వెంటనే బృందావనం కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినరసింహారెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా భువనగిరి నుండి ధర్మారం గ్రామం వరకు బునాదిగాని కాలువ కొరకు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం శోచనీయం అని అన్నారు. ఆ పనులను వెంటనే చేపట్టాలని లక్ష్మీనరసింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతులు అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలంలో మునుగోడు, పులిపలుపుల, కొంపల్లి, పలివెల, కొరటికల్ రైతు వేదికలలో "రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు" విత్తన మేళ కార్యక్రమము ఈనెల 23 నుంచి 30వ తారీకు వరకు నిర్వహించబడుతున్న కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు వేదికలలో కూడా విత్తనమేళా కార్యక్రమం ప్రారంభించారు. మునుగోడులోని రైతు వేదికలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని ప్రారంభించారు.వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులందరూ బిపిటి 5204, హెచ్ ఎంటి సోనా, జైశ్రీరామ్, ఆర్ ఎన్ ఆర్ 15048, కేఎన్ఎం 1638, డబ్ల్యు జి ఎల్ -44 కేఎన్ఏం -7715 వంటి 7 రకాలైన సన్న రకాలను పండించడం వల్ల బోనస్ వస్తుందని, వేరే సన్న రకాలకు బోనస్ రాదన్నారు.రైతులందరూ కూడా ఈ ఏడు రకాలైన సన్న రకాలను పండించి బోనస్ పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ రైతులందరూ కూడా వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్. పద్మజా మాట్లాడుతూ వరి, పత్తి కాకుండా కంది, పెసర కూరగాయలు వంటి ఇతర పంటలు కూడా పండిస్తూ రైతులు రెండు మూడు రకాలుగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట వేసుకోవడం వల్ల అన్ని కాలాలలో దిగుబడి వస్తుందని, ఆదాయం పొందవచ్చు అని తెలియజేశారు.



# పేద, అనాధ విద్యార్థుల ఆకలి తీర్చుతున్న శ్రీ కృష్ణ గోపాల సేవా సమితి

- చిన్నారుల ముఖాలలో చిరునవ్వు చూడడమే మా లక్ష్యం
- సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



**ఎల్బీనగర్ జూన్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మంగళవారం, శ్రీ కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పేద మరియు అనాథ చిన్నారుల పాఠశాలలో ఉదయం అల్పాహార అందజేసి పేద విద్యార్థుల ఆకలి తీర్చే కార్యక్రమం ప్రేమతో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ సమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా సమితి యొక్క ఏకైక లక్ష్యం ఒక్క అనాథ చిన్నారి కూడా ఆకలితో ఉండకూడదు, చిన్నారుల చిరునవ్వుల్లోనే భగవంతుని దర్శనం పొందగలమనే భావనతో మేము ఈ సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నాము" అని తెలిపారు. ఈ పవిత్ర సేవా కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తో పాటు సేవా సమితి యొక్క అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పిల్లల అమాయకమైన చిరునవ్వులు, వారి ఆనందం చూసిన ప్రతి ఒక్కరి హృదయం కదిలిపోయింది అని "మానవ సేవే మాధవ సేవ" అనే సిద్ధాంతంతో కృష్ణగోపాల్ సేవా సమితి సమాజ సేవలో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు. మీరు కూడా మీ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం లేదా ఏదైనా ప్రత్యేకమైన రోజును ఈ చిన్నారులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలనుకుంటే, దయచేసి మా నంబర్ 8106876999 ను సంప్రదించండి అని ఆయన దాతలను కోరారు.

# శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా కొత్తపేట్ లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు



**ఎల్బీనగర్ జూన్ 23 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ బీజేపీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప దేశభక్తుడు, జాతీయవాది అయిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా ప్రబారి, ఎల్బీనగర్ బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సమగ్రత, జాతీయత, భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేతగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. భారతదేశ ఐక్యత, అఖండత కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భారతీయ జనసంఘ్ స్థాపన ద్వారా దేశ రాజకీయాల్లో జాతీయవాద భావజాలానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని వారు కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘన నివాళులు అర్పించారు.

# రైతువేదికల్లో.. "సీడ్ మేళా సందడి"

- ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధమవుతున్న రైతులు
- రైతువేదికల్లో ప్రారంభమైన సీడ్ మేళా
- నానో యూరియా, నానో డీఏపీపై అవగాహన
- ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని అధికారుల సూచన



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్, సూరారం రైతువేదికలలో ఖరీఫ్ 2026-27 సీజన్‌కు సంబంధించి "సీడ్ మేళా" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మహదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బానో, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు వరి సాగుకు అనువైన ఏడు రకాల సన్న విత్తనాలను పంపిణీ చేశారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలపై రైతులకు వివరించి ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ధ్రువీకరించిన విత్తనాలను వినియోగించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు సాగు వ్యయాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల నిర్వహణపై వ్యవసాయ శాఖ అందించే సూచనలను పాటించి మంచి ఫలితాలు సాధించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బొల్లపెల్లి శ్రీజ, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ధర్మేందర్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ బంద్..విద్యాసంస్థల పూర్తి సహకారం..!!

- మహాదేవపూర్ మండలంలో ఏబీవీపీ బంద్ ఘన విజయం
- మండల కేంద్రం, సూరారం, బేగులూర్‌లో విశేష స్పందన
- శాంతియుతంగా ముగిసిన బంద్ కార్యక్రమం
- బంద్‌కు సహకరించిన పాఠశాల యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహాదేవపూర్ మండలంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంతో పాటు సూరారం, బేగులూర్ మరియు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మద్దతు ప్రకటించాయి. బంద్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన లభించడంతో ఏబీవీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే మండలంలోని వివిధ గ్రామాల్లో ఏబీవీపీ కార్యకర్తలు, నాయకులు పాఠశాలలను సందర్శించి బంద్ ఉద్దేశాలను వివరించారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, విద్యార్థులకు అందాల్సిన సౌకర్యాలపై అవగాహన కల్పిస్తూ బంద్‌కు మద్దతు కోరారు. దీనికి స్పందించిన పాఠశాల యాజమాన్యాలు బంద్‌కు సహకరించాయి. మహాదేవపూర్ మండల కేంద్రంలోని అనేక విద్యాసంస్థలు బంద్‌లో పాల్గొనగా, సూరారం మరియు బేగులూర్ గ్రామాల్లో కూడా పాఠశాలలు పూర్తిస్థాయిలో మూతపడ్డాయి. అదేవిధంగా మండలంలోని ఇతర గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సైతం బంద్‌కు సంఘీభావం తెలుపుతూ తరగతులను నిలిపివేశాయి. దీంతో మండల వ్యాప్తంగా బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులు, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ బంద్ నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా బంద్



విజయవంతం కావడానికి సహకరించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు ఏబీవీపీ నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి సమాజం నుంచి వచ్చిన మద్దతు తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేట సాయి ఆధ్వర్యంలో వంశీకృష్ణ, శ్రీకాంత్, గణేష్, సుశాంత్, శివ, కార్తీక్, సమ్మయ్య, రాజ్‌కుమార్, రమేష్, అజయ్, ప్రణయ్ కుమార్, అనూషతో పాటు పలువురు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏబీవీపీ నాయకులు సాయి ప్రకటన

"విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఏబీవీపీ పోరాటం ఆగదు. మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు సూరారం, బేగులూర్ మరియు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బంద్‌కు సహకరించిన ప్రతి పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి ఉద్యమంలో ఇదే విధమైన సహకారం అందించాలని కోరుతున్నాం" అని తెలిపారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం..పరకాలలో విత్తన మేళా ప్రారంభం

- ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభం
- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాల ప్రదర్శన
- ఖరీఫ్ 2026-27 సీజన్‌కు రైతులను సన్నద్ధం చేసే దిశగా చర్యలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచి అధిక దిగుబడులు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఖరీఫ్ 2026-27 సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పరకాల, నడికుడ మండల రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. విత్తన మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విత్తనాల స్టాళ్లను సందర్శించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లలో వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలతో పాటు ఇతర పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. రైతులు తమ సాగుకు అవసరమైన విత్తనాలపై వ్యవసాయ అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని కొనుగోలు చేశారు. విత్తనాల ఎంపిక, పంటల ప్రణాళిక, సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం తదితర అంశాలపై కూడా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ముందస్తు ప్రణాళికతో సాగు చేపడితే పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ సేవలు, సబ్సిడీలు, సాంకేతిక సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వక్తలు పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లకు పరకాల, నడికుడ మండలాల రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎరువుల వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు ఒకేచోట అందుబాటులో ఉండటంతో విత్తన మేళా విజయవంతమైందని అధికారులు తెలిపారు. ఖరీఫ్ సాగుకు ముందు నిర్వహించిన ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న రైతులు అభిప్రాయపడ్డారు.





# మున్సిపల్ కార్మికులకు బీమా కల్పించాలి

## మున్సిపల్ కమిషనర్‌కు సీఐటీయూ వినతి

**రామకృష్ణాపూర్ జూన్ 23(క్రైమ్ మిర్రర్):** క్యాతన మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులందరికీ బీమా సౌకర్యం కల్పించి, పని భారాన్ని తగ్గించాలని తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కార్మికులపై అధిక పని ఒత్తిడి పెంచుతున్నారని ఆరోపించారు.

కార్మికులందరికీ ప్రభుత్వ పరంగా బీమా సౌకర్యం కల్పించాలని, నిబంధనల ప్రకారం సబ్బులు, నూనె, చెప్పులు, బెల్లం వంటి వస్తువులను క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని కోరారు. పని ఒత్తిడిని తగ్గించి కార్మికులకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సాంబారి వెంకటస్వామి, యూనియన్ నాయకులు మహేందర్, దేవవరం, రాజయ్య, తిరుపతి, రమేష్, సుధాకర్, కుమార్, పోశం, మల్లేష్, శ్రీను, రామస్వామి, వి.కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30న జడ్.పి.హెచ్.ఎస్ లోని పాత సామాను వేలం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు

## 29 వరకు డిపాజిట్ చేయాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ జూన్ 23 :** మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్నటువంటి పాత ఇనుప సామాను ఈనెల 30 న మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు కిలోల లెక్క బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుందని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ బృందం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలంలో పాల్గొనే వ్యక్తులు 4 వేల రూపాయలు డిపాజిట్ ను 29 సోమవారం లోపు ముందుగా చెల్లించాలన్నారు..వేలం దక్కించుకున్న వాళ్ళు డబ్బులు వెంటనే చెల్లించి, తమ సొంత ఖర్చులతో సామాను తరలించుకోవాలని తెలిపారు.వేలం ద్వారా వచ్చిన డబ్బులు ప్రభుత్వ అకౌంట్లో జమ చేయబడును .వేలం వాయిదా , రద్దు వేసే పూర్తి హక్కు యాజమాన్యంకు ఉంటుందని,వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలప్రసాద్ తెలిపారు.



## బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా అయితరాజు అబ్బేందర్ నియామకం



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 23(క్రైమ్ మిర్రర్):** బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యవేక్షకులు ఈశ్వర్, రవీంద్ర నాయక్ ల సూచనలతో మునుగోడు నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జిగా అయితరాజు అబ్బేందర్ ని నియమిస్తున్నట్లు నల్గొండ జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్ ప్రకటించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, బహుజనుల హక్కుల సాధన కోసం పోరాడడంలో, సామాజిక న్యాయం స్థాపనలో అబ్బేందర్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామ స్థాయి నుంచి పార్టీ విస్తరణకు కృషి చేస్తానని అయితరాజు అబ్బేందర్ తెలిపారు. బహుజన సమాజ అభ్యున్నతి, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం...
- విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి లక్ష్యాలను సాధించాలి...
- చౌటుప్పల్ సిఐ.జి .మన్మధ కుమార్




**చౌటుప్పల్,జూన్ 23,క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు సిఐ జి మన్మధ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాదక ద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబం, చదువు, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. రాబోవు రోజుల్లో మాదకద్రవ్యాలను నిర్మూలించేది నేటితరం విద్యార్థులే అని అన్నారు.డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని,ఎవరైనా డ్రగ్స్ వినియోగించమని ప్రలోభపెడితే వెంటనే తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు ప్రలోభాలకు లోనుకాకుండా, మంచి స్నేహితులను ఎంచుకొని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తూ చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు బానిసలై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి, సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ భార్గవ్,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

**సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు**

**ఈ నెల 28న పల్స్ పోలియోను వంద శాతం విజయవంతం చేయాలి**




**మంచిర్యాల జూన్ 23 (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించని సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని రికార్డులను,మందుల నిల్వలను,హాజరు పట్టికను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పించాలన్నారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో మలేరియా,డెంగీ,చికెన్ గున్యా, ఫైలేరియా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం 'రాపిడ్ డయాగ్నస్టిక్ కిట్లను', అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు.పాము కాటు,తేలు కాటు మందులతో పాటు యాంటీ రేబిస్ (కుక్క కాటు) వ్యాక్సిన్ల కొరత లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.బాధితుల సౌకర్యార్థం పీహెచ్‌సీ పరిధిలో 'రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్' ఏర్పాటు చేయాలని, ప్రభావిత గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

**విధులపై అసంతృప్తి..**

ఆసుపత్రిలో మందుల నిల్వల పరిశీలన సందర్భంగా ఫార్మసిస్ట్ విధులకు హాజరవుతున్న తీరుపై డీఎంహెచ్ఓ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్ ప్రతిరోజూ 'ఈ-ఔషధ' పోర్టల్‌లో వివరాలను, స్టాక్ రిజిస్టర్లను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. కాంటిజెంట్ ఉద్యోగి శ్రవణ్ రోజువారీ సేవలందిస్తూ విధుల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దన్నారు. అసంక్రమణ వ్యాధుల (బీపీ, షుగర్) పరీక్షలు సకాలంలో చేస్తూ, వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. గర్భవతుల వివరాలను ఆశా కార్యకర్తలు ఆన్‌లైన్ చేయాలని, హై-రిస్క్ (ప్రమాదకర స్థితిలో ఉన్న) గర్భవతుల ఆరోగ్యాన్ని వైద్యాధికారి రోజువారీగా పర్యవేక్షించాలని సూచించారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాల విజయవంతానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీఓ, తహశీల్దార్, విద్యాశాఖాధికారులతో కూడిన కమిటీలు చురుగ్గా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

**వంద శాతం పోలియో చుక్కల నమోదు..**

ఈ నెల 28న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ వంద శాతం చుక్కల మందు వేసేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.ఇందుకు అవసరమైన వ్యాక్సిన్ క్యారియర్లను సిద్ధం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జైపూర్ వైద్యాధికారి డాక్టర్ ముస్తాఫా,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,సీహెచ్ఓ రాజిరెడ్డి, నర్సింగ్ అధికారులు,వైద్య సిబ్బంది వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ట్రైబల్ సొసైటీల పై సతీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవగాహన లేకుండా అర్ధరహితంగా ఉన్నాయని పెసా ములుగు జిల్లా అధ్యక్షుడు డబ్బుల ముత్యాలరావు ఆరోపించారు.డిసిల్టేషన్ పై అనుమతి పొందిన ఇసుక క్వారీలతో రూ,4000 కోట్ల స్కాం ఎలా జరిగిందో ఆధారాలు చూపించాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి ఇసుక అయినా అమ్మే అధికారం కేవలం టీజీఎండీసీ కే ఉందని అది బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీనేనని ఇసుక తీయడం నుంచి లోడింగ్ చేయడం వరకు మాత్రమే కాంట్రాక్టర్లు,సొసైటీలు టీజీఎండీసీ నుంచి వర్క్ ఆర్డర్ తీసుకుని పని చేస్తారనే విషయం తెలుసుకోవాలన్నారు. ఒక ట్రైబల్ సొసైటీ క్వారీకి క్యూబిక్ మీటర్‌కు రూ,146 ఇస్తారని అందులో రూ,30 గిరిజన సొసైటీ సభ్యులకు బోనస్ రూ,116 ఇసుక తీయడం లోడింగ్ ఖర్చులకే సరిపోతుందని ఇందులో రూ,4,000 కోట్లు ఎలా వస్తాయో సమాధానం చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క టన్ను ఓవర్‌లోడ్ గానీ, జీరో లోడ్ ఎలా వెళ్లిందో నిరూపించాలని లేకుంటే రాష్ట్రంలోని గిరిజన సొసైటీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత మీ ప్రభుత్వంలో ఇసుక పని చేసి సంపాదించిన రూ,100 కోట్ల బిల్లులు ఇవ్వకుండా మీ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని దానికి సమాధానం చెప్పాలని అన్నారు.మండలంలో సీతమ్మ సాగర్ బ్యారేజి ముంపు గ్రామాలు లేవనేది వాస్తవం కాదని ఇసుకను ప్రాజెక్ట్ సబ్‌మర్జెన్సీ ఏరియా వరకు మాత్రమే తీస్తారనే విషయం తెలియక పోవడం నీ హాఫ్ నాలెడ్జి నిదర్శనం అన్నారు.మీ ప్రభుత్వంలో అన్నారం,మేడిగడ్డ బ్యారేజీలు నిర్మించాక ఇసుక తీసిందా లేక కట్టే ముందు తీసిందా తెలుసుకోని మాట్లాడాలన్నారు.అన్ని నిబంధనలు పూర్తి చేసి సంబంధిత శాఖల అనుమతులు వేగంగా చట్టబద్ధంగా వచ్చి గిరిజన సొసైటీలకు ఉపాధి అవకాశాలు కల్పించడం నేరంగా చూడద్దని మండిపడ్డారు.గిరిజనుల అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలను విమర్శించే కంటే మీ ప్రభుత్వం గిరిజన సొసైటీల బిల్లులు ఎందుకు పెండింగ్‌లో పెట్టిందో సమాధానం చెప్పాలని అన్నారు.ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం మానేసి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం మానుకోవాలని హెచ్చరించారు.



# మండలానికి రూ.6.85 కోట్ల నిధులు మంజూరు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మంత్రి సీతక్క చొరవతో మండలానికి రూ 6.85 కోట్ల ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు అయినట్లు పంచాయితీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య తెలిపారు.మంగళవారం మండలంలోని కమలాపురం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఐటీడీఏ నుండి ట్రైబల్ వెల్ఫేర్ నిధులను మండలంలోని 23 గ్రామ పంచాయితీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలిపారు. విడుదలైన నిధులతో మారుమూల గ్రామాలలో సైతం అంతర్గత రోడ్లు సీసీ రోడ్లుగా మారనున్నాయని దీంతో ఆయా గ్రామాల రూపు రేఖలు సైతం మారనున్నట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మంత్రి సీతక్క ములుగు నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ములుగు నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుండేలా దృష్టిని సారించారని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో వందల కోట్ల నిధులను విడుదల చేసి అన్ని మండలాల్లోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.గత పాలకుల పదేండ్ల పాలనలో వెనుక బడిన ములుగు జిల్లాను అన్ని రంగాల్లో దూసుకు పోయేలా సీతక్క పాలన ఉందని అన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న సీతక్కకు నియోజక వర్గ ప్రజలు అభినందనలు తెలుపతున్నారనిఅన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని సీతక్క చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు బట్ట కాల్చి మీద వేస్తు అసత్యపు ఆరోపణలు చేసి దొంగల్లా దాక్కుంటున్నారని విమర్శించారు.ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకుని అభివృద్ధిని ఆస్వాదించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాద్యక్షుడు పెద్ది నర్సింహారావు,ఎస్టీ సెల్ మండల అద్యక్షుడు చాద మల్లయ్య, మైనార్టి సెల్ అద్యక్షుడు హిదాయితుల్లా,కమలాపురం గ్రామ పార్టీ అద్యక్షుడు బేవర సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ప్రగతినగర్ కమాన్ వద్ద సమస్యపై హైడ్రా నజర్

**కమిషనర్‌కు కాలనీ ప్రతినిధుల వినతి**

**నిజాంపేట్, జూన్ 23 (క్రైమ్ మిర్రర్):** మియాపూర్ – గండిమైసమ్మను కలుపుతూ నిర్మిస్తున్న 6 లైన్ల రహదారి ప్రధాన వరద కాలువలను ప్రగతినగర్ కమాన్ వద్ద చిన్న పైపులకు అనుసంధానం చేయడంపై స్థానిక నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'హైడ్రా' కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు తుమ్మేటి శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్ తదితరులు హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌ను స్వయంగా కలిసి ఈ విషయమై ఒక వినతిపత్రం సమర్పించారు. ?రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న 1200 ఎంఎం చొప్పున మొత్తం 2400 ఎంఎం సామర్థ్యం గల భారీ వరద కాలువలను, ప్రగతినగర్‌లోని కేవలం 200 ఎంఎం చిన్న పైపులకు అనుసంధానం చేయడం వల్ల భవిష్యత్తులో కాలనీలకు తీవ్ర వరద ముప్పు సంభవిస్తుందని కమిషనర్ రంగనాథ్‌కు వారు క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించారు. ఈ వరద నీరంతా నివాస ప్రాంతాల్లోకి రాకుండా నేరుగా చెరువుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, లోపభూయిష్టంగా ఉన్న ఇంజనీరింగ్ పనులను సరిదిద్ది సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్, ఈ సమస్యను తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కాలనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**యాదాద్రి జిల్లా సిఐటియు కోశాధికారి ఎండి పాషా**

**చౌటుప్పల్,జూన్ 23,క్రైమ్ మిర్రర్:** మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా సిఐటియు కోశాధికారి ఎండి పాషా అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ కు వినతి పత్రం అందజేసి అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా మాట్లాడుతూ...చౌటుప్పల్ మున్సిపల్ కార్మికులు పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం నిర్వాణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారి సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.మున్సిపల్ సిబ్బందిని అందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం 25వేలుగా నిర్ణయించాలని, వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగ,కార్మికులందరికీ డిఏ అమలు చేయాలని, మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని,వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల మున్సిపల్ యంత్రాంగం సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యల పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే కార్మికులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, గంగాదేవి అంజయ్య, దొనకొండ యాదయ్య, నీలిరొద్ద నరసింహ, తూర్పునూరు మల్లేశం, మంచాల విజయ, గాడెకలమ్మ మంచాల నరసింహ పాల్గొన్నారు.




# వెల్దండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన హైదరాబాద్ ప్రాంతీయ విద్యా సంచాలకులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఈడబ్ల్యూఐడీసీ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, జిల్లాస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి హైదరాబాద్ ప్రాంతీయ విద్యా సంచాలకులు ఆర్జేడీ యం. సోమిరెడ్డి మంగళవారం సందర్శించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపికైన ఈ జిల్లా పరిషత్ ఉన్నత, పాఠశాలలో ఉన్న భౌతిక వసతులు, ప్రస్తుతం ఉన్న తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ అవసరాలు, నిర్మాణ విస్తరణ అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పాఠశాలలో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నిరంతర విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందించడంతో పాటు డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చెయ్యనున్నారు. అలాగే క్రీడా మైదానాలు, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదికలు, పోషకాహార భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, ఆధునిక మరుగుదొడ్లు, వైద్య సేవలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు , తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు నగర స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ వెల్దండ, వెల్దండ మోడల్ స్కూల్ లో అందుబాటులో ఉన్న సుమారు 14 ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించి, భవిష్యత్‌లో నిర్మించాల్సిన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, పరిపాలనా భవనాలు, వసతి గృహాలు, భోజనశాలలు, క్రీడా మైదానాల ఏర్పాటుకు సంబంధించిన అవకాశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. డ్రోన్ సాంకేతికత సహాయంతో పాఠశాల ప్రాంగణాన్ని చిత్రీకరించి, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఈడబ్ల్యూఐడీసీ రామచంద్రరావు, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, ఎంఈఓ చంద్రుడు నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు



**చౌటుప్పల్,జూన్ 23,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరుకు సహాయ సహకారాలందించిన మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంగళవారం బారసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యేను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహ కార్యదర్శి మక్తల నరసింహ, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి, కల్చరల్ సెక్రటరీ దేశగొని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఏ.నాగరాజు, బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణులైన "పది" విద్యార్థులకు సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జెడ్పీ హస్కూల్ లో 2025-26 సం.లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను గ్రామానికి చెందిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సభ్యులు నన్నూరి ఉపేందర్ రెడ్డి ఒక్కో విద్యార్థికి 2వేల చొప్పున అందజేసి శాలువాతో సన్మానించి పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు.విద్యార్థులు తెలుగు,హింది, ఇంగ్లీషు భాషలలో అనర్గళంగా మాట్లాడటం నేర్చుకుంటే అన్ని సబ్జెక్ట్స్ లలో పరిపూర్ణత సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనయాచారి,గ్రామ సర్పంచ్ కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ బద్దుల లింగస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై గొర్రెల కాపరి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నిన్న అనగా 22-06-2026 తేదీన మధ్యాహ్నం 03:40 గంటల సమయంలో, నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సంక బుడ్డి నాగరాజు (32), తండ్రి బిక్షమయ్య, కులం యాదవ్, వృత్తి గొర్రెల కాపరి, వట్టిమర్తి గ్రామానికి చెందిన దాడి శ్రీనివాస్ యొక్క వ్యవసాయ భూమిలో గొర్రెలు కాస్తుండగా అకస్మాత్తుగా పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర ఘటన చోటుచేసుకుంది.ఈ ఘటనకు సంబంధించి మృతుడి భార్య సంక బుడ్డి మాధురి, భర్త నాగరాజు, వయస్సు 28 సంవత్సరాలు, కులం యాదవ్, వృత్తి వ్యవసాయ కూలీ, నివాసం వట్టిమర్తి గ్రామం, చిట్యాల మండలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం రవి కుమార్ తెలిపారు

# చెన్నూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- కోటపల్లి మండలంలో విస్తృత పర్యటన.. పలు పనులకు భూమిపూజ





**రామకృష్ణపూర్ జూన్ 23(క్రైమ్ మిర్రర్):** చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంగళవారం కోటపల్లి మండలంలోని లింగన్నపేట,ఏదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి,ఆల్గాం, వెంచపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించామని, ప్రతి గ్రామానికి రూ. 10 లక్షల చొప్పున పనులు చేపడుతున్నట్లు తెలిపారు. లింగన్నపేట గ్రామంలో గతంలో రూ.20 లక్షల ఈజీఎస్,ఎస్.డి.ఎఫ్. నిధులతో 14 విద్యుత్ స్తంభాలు,4 బోరుబావుల పనులు పూర్తి కాగా, తాజాగా మరో రూ. 10 లక్షలు కేటాయించామన్నారు. ఏదుల బంధంలో రూ. 15 లక్షల ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి.నిధులతో, అలాగే ఆల్గాం,వెంచపల్లి, జనగాం గ్రామాల్లో రూ. 10 లక్షల చొప్పున కేటాయించి పనులు ప్రారంభించామని వివరించారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష..

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను పక్కాగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూరు నియోజకవర్గంలో 2 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అమృత్ 2.0 పథకం ద్వారా రూ. 100 కోట్లతో తాగునీటి ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటు పనులు సాగుతున్నాయన్నారు. చెన్నూరులో నీటి వనరుల కోసం రూ. 40 కోట్లతో ప్రత్యామ్నాయ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు.

### విదేశాల్లోనూ ఉద్యోగ అవకాశాలు..

యువతకు అండగా నిలిచేందుకు రూ. 46 కోట్ల వ్యయంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వృత్తి విద్యా కోర్సులు అందించి స్థానికంగానే కాకుండా విదేశాలలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ.. చెన్నూరులో 23 మంది వైద్యుల నియామకంతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మందమర్రి ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి పునఃప్రారంభానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సమర్థవంతమైన విధానాల వల్ల సింగరేణి సంస్థ రూ. 11 వేల కోట్ల లాభాన్ని సాధించిందన్నారు.

### ఇసుక మాఫియాపై ఉక్కుపాదం..

నియోజకవర్గంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు సి.సి. కెమెరాలు, వే బ్రిడ్జిల ద్వారా నిరంతర నిఘా ఉంచుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు హెచ్చరించారు. ఆల్గాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మంత్రి.. అక్కడ విద్యుత్, మూత్రశాలలు, ఇతర మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సే నో టు డ్రగ్స్" కార్యక్రమంపై మంత్రి మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల విక్రయాలపై పోలీసులు, సంబంధిత అధికారులు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాఘవేంద్ర, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, డీసీసీ ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు, పుస్తకాల దోపిడీపై చర్యలు తీసుకోవాలి

**డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23:** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు, విద్యార్థులపై వివిధ రూపాల్లో జరుగుతున్న ఆర్థిక భారం నిలువరించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు జిల్లా డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిబాషా మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు పుస్తకాలు, బస్సు, ట్యూషన్, డొనేషన్ పేర్లతో తల్లిదండ్రులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను పూర్తిగా నిషేధించి, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గుర్తింపు, అనుమతులు లేని పాఠశాలలను మూసివేయాలని, శానిటేషన్, బిల్డింగ్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలని, ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థులకు టీసీ విషయంలో వేధింపులు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొడకంచి అభినవ్, మహేష్ యాదవ్, శ్రీహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు, పుస్తకాల దోపిడీపై చర్యలు తీసుకోవాలి



**డీఈవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 23:** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, పుస్తకాల విక్రయాలు, విద్యార్థులపై వివిధ రూపాల్లో జరుగుతున్న ఆర్థిక భారం నిలువరించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం నాయకులు జిల్లా డీఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిబాషా మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు పుస్తకాలు, బస్సు, ట్యూషన్, డొనేషన్ పేర్లతో తల్లిదండ్రులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలను పూర్తిగా నిషేధించి, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గుర్తింపు, అనుమతులు లేని పాఠశాలలను మూసివేయాలని, శానిటేషన్, బిల్డింగ్ సేఫ్టీ, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలని, ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సుల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మారే విద్యార్థులకు టీసీ విషయంలో వేధింపులు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ పటేల్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొడకంచి అభినవ్, మహేష్ యాదవ్, శ్రీహన్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన హైదరాబాద్ ప్రాంతీయ విద్యా సంచాలకులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఈడబ్ల్యూఐడీసీ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, జిల్లాస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి హైదరాబాద్ ప్రాంతీయ విద్యా సంచాలకులు ఆర్జేడీ యం. సోమిరెడ్డి మంగళవారం సందర్శించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపికైన ఈ జిల్లా పరిషత్ ఉన్నత, పాఠశాలలో ఉన్న భౌతిక వసతులు, ప్రస్తుతం ఉన్న తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ అవసరాలు, నిర్మాణ విస్తరణ అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పాఠశాలలో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నిరంతర విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందించడంతో పాటు డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చెయ్యనున్నారు. అలాగే క్రీడా మైదానాలు, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదికలు, పోషకాహార భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, ఆధునిక మరుగుదొడ్లు, వైద్య సేవలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు , తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు నగర స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ వెల్దండ, వెల్దండ మోడల్ స్కూల్ లో అందుబాటులో ఉన్న సుమారు 14 ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించి, భవిష్యత్‌లో నిర్మించాల్సిన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, పరిపాలనా భవనాలు, వసతి గృహాలు, భోజనశాలలు, క్రీడా మైదానాల ఏర్పాటుకు సంబంధించిన అవకాశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. డ్రోన్ సాంకేతికత సహాయంతో పాఠశాల ప్రాంగణాన్ని చిత్రీకరించి, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఈడబ్ల్యూఐడీసీ రామచంద్రరావు, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, ఎంఈఓ చంద్రుడు నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు

**చౌటుప్పల్,జూన్ 23,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరుకు సహాయ సహకారాలందించిన మునుగోడు శాసనసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంగళవారం బారసోసియేషన్ అధ్యక్షుడు తాదూరి పరమేష్ ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి ఎమ్మెల్యేను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సహ కార్యదర్శి మక్తల నరసింహ, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి, కల్చరల్ సెక్రెటరీ దేశగొని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఏ.నాగరాజు, బడుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణులైన "పది" విద్యార్థులకు సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జెడ్పీ హస్కూల్ లో 2025-26 సం.లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను గ్రామానికి చెందిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సభ్యులు నన్నూరి ఉపేందర్ రెడ్డి ఒక్కో విద్యార్థికి 2వేల చొప్పున అందజేసి శాలువాతో సన్మానించి పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు.విద్యార్థులు తెలుగు,హింది, ఇంగ్లీషు భాషలలో అనర్గళంగా మాట్లాడటం నేర్చుకుంటే అన్ని సబ్జెక్ట్స్ లలో పరిపూర్ణత సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనయాచారి,గ్రామ సర్పంచ్ కొన రెడ్డి మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ బద్దుల లింగస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

